

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 20, పేజీలు : 8+4 వెల : 6.50


**శివసేన పేరు, గుర్తుకోసం రూ. 2000 కోట్ల డీల్!**

విచారణ వాయిదా కోరిన సిసోడియా

5లో

# ఇక సీట్ల సర్దు'పాట్లు'

## బిఆర్ఎస్‌తో సిపిఐ, సిపిఎం మళ్లీ చేతులు కలిపే అవకాశం



### ఖమ్మంలో సత్తా చాటేందుకు బిఆర్ఎస్ వ్యూహం

### కాంగ్రెస్‌ది కూడా అదేబాట!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి 19:** దేశంలో, రాష్ట్రంలో బిజెపిని అడ్డుకునే పనిలో పడిన ఆ పార్టీకి ఏమాత్రం ఆస్కారం లేకుండా దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ బిజెపి వ్యతిరేక పార్టీల మద్దతు తీసుకోవడం లేదా స్నేహపూర్వక పోటీ ఇంకా అవసరమైతే సీట్ల సర్దుబాటు చేసుకునేందుకు బిఆర్ఎస్ సన్నద్ధమయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టులు అధికార బిఆర్ఎస్ పార్టీతో జట్టు కట్టిన విషయం తెలిసిందే. అయితే సిపిఎం,సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల కలయిక ఈ ఎన్నికల్లో విజయవంతమైన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ పార్టీ పదివేల మెజారిటీతో గెలవడానికి లెఫ్ట్ పార్టీల బలం తోడైందన్న విషయాన్ని దాదాపు అందరూ అంగీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ పొత్తు రానున్న సాధారణ ఎన్నికల్లో కూడా కొనసాగే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. బిజెపిని అడ్డుకోవడమే లక్ష్యంగా సిపిఎం,సిపిఐలు బిఆర్ఎస్ పార్టీతో జత కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. కమ్యూనిస్టులు తమతో కలిస్తే తమకు ఇబ్బందిగా ప్రాంతాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకి అడ్రస్ ≫7



ఆదివారం ఎమ్మెల్యే సాయన్న భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కన్నుమూత

### అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి

ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన సాయన్న

గతంలో టిడిపిలో కీలక పాత్ర

2018లో బిఆర్ఎస్ నుంచి భారీ మెజారిటీతో గెలుపు.. నేడు అంత్యక్రియలు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజుల నుంచి కిడ్నీ వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. అయితే ఈ నెల 16వ తేదీన సికింద్రాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి రెండు రోజుల్లోనే క్షిణించడంతో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నాం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ప్రజలు, అభిమానులు బిఆర్ఎస్ నేతలు, మాజీ బోర్డు సభ్యులు, వందలాది మంది నాయకులు,కార్యకర్తలు యశోధ ఆసుపత్రికి తరలివచ్చి కంటతడి పెట్టారు. సాయన్నకు భార్య గీత, ముగ్గురు కూతుర్లు నమ్రత, నివేదిత, లాస్య నందిత అనే ముగ్గురు కూతుర్లు ఉన్నారు. సాయన్న నిజామబాద్ జిల్లా వల్లాపూర్ ప్రాంతంలో సాంఘీక సంక్షేమం హాస్టళ్లలో చదివి విద్యాభ్యాసం చేశారు. బిఎస్సీ, ఎల్ఎల్.బి. చదివి ఓ బ్యాంక్‌లో ఉద్యోగం ≫2

### సర్కార్‌కు తలవంపులు..

## ఆగని లాకప్ మరణాలు

### కిందిస్థాయి అధికారులపై ఏదీ పర్యవేక్షణ!

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో లాకప్, పోలీసు కస్టడీ మరణాలు సర్కారుకు తలవంపును తెస్తున్నాయి. రాష్ట్రం ఏర్పాటయ్యాక గడచిన ఏడేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిదిచోట్ల ఇటువంటి ఘటనలు జరగగా ఇందులో నాలుగుచోట్ల లాకప్ డెత్‌లు, మరో నాలుగు చోట్ల కస్టడీ మరణాలు వెలుగు చూశాయి. 2021 జూన్‌నెలలో యాదాద్రి జిల్లా అడ్డగూడూరు పోలీసు స్టేషన్‌లో దళితమహిళ మరియమ్మ పోలీసు లాకప్‌లో మరణించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై స్పందించిన సర్కారు ఈ ఘటనకు బాధ్యులైన ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు వేసింది. ఈ ఘటన మరువకముందే తాజాగా మెదక్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఖదీర్ ఖాన్ అనే చిరు వ్యాపారి కస్టడీ మరణం మరింత సంచలనం రేపింది. ఏడేళ్ల క్రితం ఉప్పల్ పోలీసు స్టేషన్ ≫2



ఆదివారం తారకరత్న భౌతిక కాయం వద్ద నివాళులర్పిసుత్న చిరంజీవి

## తారకరత్నకు ఘన నివాళులు

### కుటుంబసభ్యులను పరామర్శించిన చిరంజీవి, బాలకృష్ణ, చంద్రబాబు, విజయసాయి

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** గత 23రోజులుగా మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచిన ప్రముఖ సీని నటుడు నందమూరి తారకరత్న(40) శనివారం రాత్రి బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థీవదేహాన్ని బెంగళూర్ నుండి నేరుగా అంబులెన్స్‌లో రోడ్డు మార్గంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని గౌతమి కంట్రీసైడ్ విల్లాస్‌లో ≫2

### సెక్రటేరియట్ డోమ్‌లు

## బరాబర్ కూల్చుతాం





ఆదివారం హైదరాబాద్‌లో బండిసంజయ్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకుంటున్న ఓ బాధితుడు

### తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మారుస్తాం: బండి సంజయ్

చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో బండి ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఓవైసీ కళ్లల్లో ఆనందం కోసమే సెక్రటేరియట్‌పై డోమ్‌లను ఏర్పాటు చేశారని, బిజెపి అధికారంలోకి వచ్చాక డోమ్‌లను కూల్చి వేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సెక్రటేరియట్‌ను మారుస్తామన్నారు. చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ఆదివారం కార్వాన్ కేసరి హనుమాన్ దేవాలయం వద్ద చత్రపతి శివాజీ మహరాజ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చత్రపతి శివాజీ మహాశోభాయాత్రలో బండి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా కలశం, మామిడితోరణాలున్న పాత సచివాలయాన్ని కూల్చేసి డోమ్‌లను నిర్మిస్తారా అంటూ ప్రశ్నించారు.ఓవైసి కళ్లల్లో ఆనందం కోసం హింధూత్వాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. ≫2

## షర్మిల మళ్లీ అరెస్టు



ఆదివారం షర్మిలను అరెస్ట్ చేసి తీసుకువెళ్తున్న పోలీసులు

### మహబూబాబాద్ నుంచి హైదరాబాద్‌కు తరలించిన పోలీసులు

### లోటస్‌పాండ్ వద్ద మళ్లీ మొహరింపు

**హైదరాబాద్, మహబూబాబాద్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలకు గౌరవం లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మహబుబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, తీవ్ర పదజాలంలో తనను తిట్టారని ఆరోపించారు. మహబుబాద్‌లో పాదయాత్రకు పోలీసులు అనుమతి రద్దు చేసి షర్మిలను అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. పార్టీ కార్యకర్తలను కార్యాలయం వద్దకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అభిమానులు తరలి వస్తే పోలీసులు అడ్డుకుంటామన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడారు. తనను తీవ్ర పదజాలంలో దూషించారన్నారు. ఒక మహిళను ఎలాంటి మాటలైనా అంటారా? అని ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. వేల ఎకరాల భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే చేస్తున్న అవినీతిని ఒక మహిళ ప్రశ్నిస్తే తట్టలేకపోతున్నారా అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆగడాలకు సంబంధించి వీడియో క్లిప్‌లను ప్రదర్శించారు. మహబుబాబాద్‌లో 2014లో ప్రభుత్వ భూములు 2170 ఎకరాలుంటే ఈ రోజు 2100 ఎకరాలను కబ్జా చేశారన్నారు.ఈ నియోజకవర్గంలో అసలు ప్రభుత్వ ≫2



### తెలుగు సినీ నిర్మాతల మండలి అధ్యక్షుడుగా దామోదర్ ప్రసాద్

కార్యదర్శులుగా ప్రసన్నకుమార్, చౌదరి

ఉత్కంఠగా జరిగిన కౌన్సిల్ కమిటీ ఎన్నికలు

3లో

### మహిళ కిడ్నాప్, అత్యాచారం


కేసును వేగంగా ఛేదించిన పోలీసులు

3లో

### అదానీ స్కాంపై మాట్లాడే దమ్ము బిజెపికి లేదు

ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఆదానీ కుంభకోనం, హిండెన్‌బర్గ్ నివేదిక గురించి ప్రస్తావన చేసే దమ్ము కూడా లేదుగానీ, ఆదానీ మోసాలపై ప్రధాని మోడి సమాధానం చెప్పాలంటూ బిలియనీర్ జార్జ్ సోరోస్ చేసిన కామెంట్స్‌పై మాత్రం ఉలిక్కి పడుపడుతున్నారంటూ బిజెపి నేతలను ఉద్దేశించి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఆదానీ కుంభకోణం, హిండెన్‌బర్గ్ నివేదిక గురించి కనీస ప్రస్తావన చేసే దమ్ము కూడా లేదుగానీ, ఆదానీ మోసాలపై ప్రధాని మోడి సమాధానం చెప్పాలంటూ బిలియనీర్ జార్జ్ సోరోస్ చేసిన కామెంట్స్‌పై మాత్రం ఉలిక్క పడుతున్నారంటూ బిజెపి నేతలను ఉద్దేశించి కెటిఆర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. బిలియనీర్ జార్జ్ ≫7

# సినీహీరో తారకరత్న మృతికి మంత్రి హరీశ్‌రావు సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** సినీహీరో నందమూరి తారకరత్న ఆకస్మిక మృతికి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులు, మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నట్టు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

**తారకరత్న, సాయన్న మృతికి సిపిఐ సంతాపం**

సినిమా హీరో తారకరత్న, కంటోన్మెంట్ శాసనసభ్యులు సాయన్నల మృతి పట్ల సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. సినీనటుడు తారకరత్న ఇంత చిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకర మని, వారికి ఇంకా రాజకీయంగా, సినిమా రంగంలో మంచి భవిష్యత్ ఉండేదని.. ఎదుగుతున్న దశలోనే మృతి చెందడం సినిమా పరిశ్రమకు తీరని లోటని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మంచి వ్యక్తని గుర్తు చేసుకున్నారు. సినీ నటులు తారక రత్న, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతిపట్ల వారు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా దామోదర్ ప్రసాద్

## కార్యదర్శులుగా ప్రసన్నకుమార్, చౌదరి

## ఉత్కంఠగా జరిగిన కౌన్సిల్ కమిటీ ఎన్నికలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నూతన అధ్యక్షు నిగా కెఎల్ దామోదర్ ప్రసాద్ ఎన్నికయ్యారు. తన ప్రత్యర్థి జెమిని కిరణ్‌పై 24 ఓట్ల తేడాతే దామోదర్ ప్రసాద్ విజయం సాధించారు. ఉపాధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా యార్లగడ్డ సుప్రియ, కొల్లా అశోక్ కుమార్




ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా తుమ్మల ప్రసన్నకుమార్, వైవి ఎస్ చౌదరి, జాయింట్ సెక్రటరీలుగా భరత్ చౌదరి, నట్టి కుమార్, ట్రెజరర్‌గా తుమ్మలపల్లి రామ సత్యన్నారాయణను ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ కార్యాయలంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు ఉత్కంఠగా సాగి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరిగాయి. మొత్తం 677 ఓట్లు పోలవ్వగా, వీటిలో 339 ఓట్లు దామోదర ప్రసాద్‌కు రాగా, 315 ఓట్లు జెమినీ కిరణ్‌కు వచ్చాయి. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా దిల్ రాజు, డివివి దానయ్య, స్రవంతి రవికిషోర్, యలమంచిలి రావిశంకర్, పద్మిని, బెక్కం వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, ఆచంట గోపీనాథ్, మధుసూదన్‌రెడ్డి, పల్లె కేశవరావు, వి శ్రీనివాసరావు, తోట కృష్ణ, అభిషేక్ అగర్వాల్, ప్రతాని రామకృష్ణగౌడ్, పూసల కిషోర్‌లు ఎన్నికయ్యారు. కాగా అధ్యక్ష బరిలో నిర్మాతలు దామోదర ప్రసాద్, జెమినీ గణేష్‌లు పోటీ పడ్డారు. దామోదర ప్రసాద్‌కు నిర్మాత దిల్ రాజు మద్దతు ప్రకటించగా, జెమినీ కిరణ్‌కు సీ కల్యాణ్ మద్దతు తెలిపారు. ప్రొగ్రెసివ్ ప్రొడ్యూసర్ ప్యానెల్ పేరుతో దామోదర ప్రసాద్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్యానెల్ పేరుతో జెమినీ కిరణ్ ఎన్నికల బరిలోకి దిగారు. నిర్మాతల మండలిలో మొత్తం 1,134 మంది సభ్యులు ఉండగా, వారందరికీ ఓటు హక్కు ఉంది. ఈ ఎన్నికల్లో మొత్తం 677 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో దిల్ రాజు, సి కళ్యాణ్, పోసాని కృష్ణ మురళీ, మైత్రి రవి కిరణ్, స్రవంతి రవి కిషోర్, ఠాగూర్ మధు, సునీల్ కుమార్‌రెడ్డి, నాగబాబు అశ్వనిదత్ తదితరులు ఉన్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటల తర్వాత కౌంటింగ్ జరిగింది.

# భూప్రకంపనలతో ఉలిక్కిపడిన ప్రజలు

## రిక్టర్ స్కేల్‌పై 3.0గా నమోదు

**చింతలపాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా చింతపాలెం ఉమ్మడి మండలాల వ్యాప్తంగా ఆదివారం ఉదయం 7.25 ని.లకు 5 నుండి 10 సెకన్లపాటు భూప్రకంపనలతో భూమి కంపించింది. దీంతో ఒక్కసారిగా అక్కడి ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ భూప్రకంపనలు పాత వెల్లటూరు వద్ద అమర్చిన రిక్టర్ స్కేల్‌పై 3.0 తీవ్రతగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈపాంతంలో గతంలో కూడా వందల సార్లు భూప్రకంపనలు వచ్చాయి. అయితే అప్పుడు వచ్చిన భూ ప్రకంపన లలో 5.2 తీవ్రతగా గరిష్టంగా రిక్టార్ స్కేల్‌పై నమోదైంది. గత కొంత కాలంగా భూప్రకంపనలు రావడం ఆగిపోయాయి. ఆదివారం తెల్లవారుజామున మళ్లీ భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా హడలెత్తి పోయారు. ఇందుకుసంబంధించి ఎన్‌జిఆర్ఐ (ఎర్త్‌క్వేక్) అధికారులను అడగగా భూమి అడుగు భాగంలో ఉన్న పొరలు కదులుతుంటాయని, ఎవరు భయపడాల్సిన అవసరంలేదని తెలిపారు.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 19:** ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను జాతీయ మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. కౌశిక్‌రెడ్డి మాట్లాడిన మాటలు తమిళిసై గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని నోటీసుల్లో పేర్కొంది. ఈనెల 21న ఉదయం 11-30 నిమిషాలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కమిషన్ ముందు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు

**● ఇళ్ల నుండి బయటకు పరుగులెత్తిన ప్రజలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్వల్పంగా భూమి కంపించింది. రెండు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం భూప్రకంపనాలు సంభవించాయి. తెలంగాణలో ఇటీవల కాలంలో భూప్రకంపనలు సంభవిస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలోని స్యూర్యాపేట్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం భూమి కంపించింది. జిల్లాలోని కృష్ణానదీ తీర ప్రాంత గ్రామాల్లో ఈ ప్రకంపనలు సంభవించాయి. ప్రధానంగా చింతలపాలెం, మేళ్లచెర్వు తదితర మండలాల్లోని పలు గ్రామాల్లో ఉదయం 7.25 గంటల నుండి 10 సెకన్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.2 గా నమోదైంది.

పెద్ద పెద్ద శబ్దాలతో భూ ప్రకంపనలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దాలు ఎక్కడి నుండి వచ్చాయే అర్థకం కాక అయోమయం చెందారు. చివరకు భూ ప్రకంపనలు అని తెలిసి భయంతో వణికిపోయారు. ఇళ్ల నుండి ఆరు బయటకు పరుగులు తీశారు. ఈ మండలాల్లో గతంలోనూ పలుమార్లు భూమి కంపించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా వివిధ జిల్లాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. రాష్ట్రంలోని ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు, వీరుపాడు మండలాలతో పాటు, పల్నాడు జిల్లాలోని అచ్చంపేట్ మండలం మాదిపాడు, చల్లగరిగ, గింజపల్లి గ్రామాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. పులిచింతల ప్రాజెక్టు పరిర ప్రాంతాల్లో కూడా భూమి కంపించింది. ఈ ప్రాజెక్టు చుట్టు పక్కల ప్రాంతాల్లో అప్పుడప్పుడూ ఇలాంటి ప్రకంపనలు వస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

వాస్తవానికి ఇది స్వల్ప భూకంపమైనా ఇటీవల సిరియా, టర్కీ దేశాల్లో జరిగిన భూకంప ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణిం చారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడిన భూకంపనం స్వల్పంగానే ఉన్నా ప్రజలు మాత్రం బెంబేలెత్తిపోయారు.

# రంగారెడ్డి జిల్లా సంఘటనపై మహిళా కమిషన్ సీరియస్



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా పీరంచెరువు సంఘటనపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. దోపిడీ దొంగలు వివాహితను కిడ్నాప్‌చేసి కారులో తిప్పుతూ లైంగిక దాడికి పాల్పడిన ఘటనపై మహిళా కమిషన్ చైంపర్సన్ సునీతాలక్ష్మారెడ్డి స్పందిస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం పోలీసులకు సూచించారు. ఈ సంఘటన జరగడం బాధాకర మన్నారు. మహిళలకు సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్ లేదా హెల్ప్‌లైన్, మహిళా కమిషన్‌కు కాని ఫిర్యాదు చేయాలని కోరారు. బాధితురాలికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సందర్శకులతో హోరెత్తిన ట్యాంక్‌బండ్

## అప్పర్ ట్యాంక్‌బండ్‌పై జాతరను తలపించిన జనసందోహం

## ఆహుతులను అలరించిన మ్యూజిక్ ఫౌంటైన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందుతున్న ట్యాంక్ బండ్‌పై ఆదివారం సాయంత్రం వేళ పర్యాటకుల రద్దీని దృష్టిలో వుంచుకుని రెండేళ్ల క్రితం మొదలు పెట్టిన సన్ డే ఫన్ డే మరోసారి మొదలవడంతో ఆదివారం సాయంత్రం సందర్శకులతో ఈ ప్రాంతం హోరెత్తింది. అప్పర్ ట్యాంక్ బండ్‌పై సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ప్రతీ ఆదివారం అన్ని రకాల వాహనాలను పోలీసులు నిషేధించడం విధించడంతో సాధారణ పౌరులు కుటుంబాలతో సహా పెద్ద సంఖ్యలో విచ్చేశారు. సన్ డే ఫన్‌డేకు వచ్చిన వారికి తొలిసారిగా సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన



ట్యాంక్‌బండ్‌లో ఆహుతులను మ్యూజిక్ ఫౌంటైన్ అలరించింది. సన్ డే ఫన్ డే పురస్కరించుకుని సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలోనే శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసులు అప్పర్ ట్యాంక్‌బండ్, లోయర్ ట్యాంక్‌బండ్ మార్గాలలో పెద్ద సంఖ్యలో రంగంలో దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వాహనాలను నిషేధించి కేవలం పాదచారులకు మాత్రమే అనుమతులు ఇవ్వడంతో వేల సంఖ్యలో ప్రజలు ట్యాంక్‌బండ్ అందాలను తిలకించేందుకు విచ్చేశారు. అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వాహనాలను నిలిపివేయడం, ప్రజలు ఒక్కసారిగా తరలిరావడంతో ఆ ప్రాంతమంతా జాతరను తలపించి, సందోహంగా మారింది. నిత్యం వాహనాల హంగామా, చప్పుళ్లతో హోరెత్తిపోయే ట్యాంక్‌బండ్‌పై ఈ తరహా దృశ్యం చాలాకాలం తరువాత కనిపించింది. సందర్శకుల కోసం సర్కారు ఇటీవల ఏర్పాటు చేసిన మౌలిక వసతులు వారికి ఊరటనిచ్చాయి. సాయం సంధ్యవేళ ముగిసి, చీకటి పడ్డాక అప్పర్ ట్యాంక్‌బండ్‌పై కొత్తగా ఏర్పాటు చేసిన వీధి దీపాలు, ట్యాంక్‌బండ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన మ్యూజిక్ ఫౌంటైన్ సైతం సందర్శకులను అలరించాయి. ఆదివారం సాయంత్రం వేళ ఐదు గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించడంపై సందర్శకులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్యాంక్‌బండ్‌ను తిలకించేందుకు వచ్చిన వారి కోసం చిరు వ్యాపారులను పోలీసులు అనుమతించడంతో వారి వ్యాపారాలు జోరుగా సాగాయి. ఆదివారం నాటి దృశ్యాలు గణేశ్ నిమజ్జనోత్సవాలను తలపించాయి.

**ఆంక్షల నేపథ్యంలో వాహనాల మళ్లింపు..**

**వాహనదారుల ఇక్కట్లు**

ఇదిలావుండగా ప్రతీ ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ట్యాంక్‌బండ్‌పై విధించిన ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రావడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల గుండా మళ్లించారు. లిబర్టి నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చిన వాహనాలను అంబేద్కర్ విగ్రహం మీదుగా తెలుగుతల్లి, ఇక్బాల్ మినార్ వైపు మళ్లించగా తెలుగు తల్లి విగ్రహం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చిన వాహనాలను అంబేద్కర్ విగ్రహం మీదుగా లిబర్టి, హిమాయత్ నగర్ వైపు మళ్లించారు.

కర్బలా మైదాన్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చిన వాహనాలను కవాడిగూడ, డిబిఆర్ మిల్స్ కట్ట మైసమ్మ, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వైపు, బషీర్‌బాగ్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చిన వాహనాలను అంబేద్కర్ విగ్రహం మీదుగా తెలుగుతల్లి, ఇక్బాల్‌మినార్ వైపు మళ్లించారు. డిబిఆర్ మిల్స్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చిన వాహనాలను గోషాల, కవాడిగూడ. బైబుల్ హౌస్ వైపు, ఇక్బాల్ మినార్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహ నాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లించారు. కాగా ట్యాంక్‌బండ్‌పై ఆంక్షల విషయం తెలియని వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. రాత్రి పది గంటల తరువాత ఆంక్షలు తొలగించడంతో ట్యాంక్‌బండ్‌పై వాహనాల రాకపోకలు తిరిగి మొదలయ్యాయి.

# తారకరత్న కుటుంబానికి అండగా ఉంటాం

**● మాజీ సిఎం చంద్రబాబునాయుడు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** టాలీవుడ్ సినీ నటుడు, టిడిపి నేత నందమూరి తారకరత్న కన్నుమూశారని ఆ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు నందమూరి అభిమానులు, టిడిపి కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు. తారకరత్నం మరణం సినీ, రాజకీయ వర్గాలను విషాదంలోకి నెట్టింది. కాగా సినీ నటుడు తారకరత్న నివాసానికి వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆయన భౌతికకాయానికి పుష్పగుచ్ఛములుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తారకరత్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తారకరత్న మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని బాధను కలిగించిందని అన్నారు. ఆస్పత్రిలో కోలుకుని వస్తారని ఆశించామని, 23 రోజులపాటు మృత్యువుతో పోరాడి.. చివరికి మాకు దూరమై కుటుంబానికి విషాదాన్ని మిగిల్చారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో తారకరత్న దనదైన మార్క్ సృష్టించారని కొనియాడారు. జనవరి 27న నారా లోకేష్ పాటు తారకరత్న యువగళం పాదయాత్రలో పాల్గొన్నారని,. ఒక్కసారిగా కిందపడిపోవడంతో వెంటనే బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించామని చంద్రబాబు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సమాజానికి ఏదో చేయాలని తపించిన వ్యక్తి తారకరత్న అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. తారకరత్నది చిన్న వయస్సు అని, ఫిబ్రవరి 22కు 40 ఏళ్లు వస్తాయని, ఇంత చిన్న వయసులో తారకరత్న చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయనను బతికించుకునేందుకు చేసిన ప్రయత్నాలు కుటుంబసభ్యులు, అబిమానుల ప్రార్థనలు ఫలించలేదని విచారం వ్యక్తం చేశారు. తారకరత్న కుటుంబానికి అందరం అండగా ఉంటామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చంద్రబాబు అన్నారు.

**బాలకృష్ణ నిర్ణయించిన సమయానికే నేడు అంత్యక్రియలు: విజయసాయిరెడ్డి**

తారకరత్న భార్య, పిల్లల బాధ్యత తనదేనని ఎమ్మెల్యే బాలకృష్ణ మాటిచ్చారని ఎంపి విజయసాయిరెడ్డి తెలిపారు. బాలకృష్ణ నిర్ణయించిన సమాయానికే అంత్యక్రియలు జరుగుతాయని ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తారకరత్న మరణం ఎంతో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తారకరత్న అందరి మనుసుల్లో నిలిచిపోతారని అన్నారు. ప్రతీ ఒక్కరినీ అప్యాయంగా పలకరించే వ్యక్తి తారకరత్న అంటూ గుర్తు చేసుకున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని అందరూ ఆశించారని, కానీ అలా జరగలేదన్నారు. సోమవారం మహాప్రస్థానంలో తారకరత్న అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఫిలిం ఛాంబర్‌కు తారకరత్న భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం తీసుకువస్తారని, మధ్యాహ్నం 3 గంటలకు తారకరత్న అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు. బాలకృష్ణ నిర్ణయించిన సమయానికే అంత్యక్రియలు చేస్తామని విజయసాయిరెడ్డి ప్రకటించారు. కాగా శనివారం రాత్రి బెంగళూరు నుంచి తారకరత్న పార్థివదేహాన్ని హైదరాబాద్ శివారు ప్రాంతమైన శంకర్‌పల్లి, మోకిలలోని నివాసానికి తీసుకువచ్చారు. భౌతికకాయాన్ని తెచ్చినప్పటి నుంచి విజయసాయిరెడ్డి అక్కడే ఉన్నారు. తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి మరెవరో కాదు విజయసాయిరెడ్డికి స్వయానా మరదలి కూతురు. తారకరత్న కొద్ది మంది సమక్షంలో నగర శివారులోని సంఘీ టెంపుల్‌లో అలేఖ్యారెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్నారు.

**కన్నీటి వీడ్కోలు పలికిన బాలకృష్ణ**

తారకరత్న భౌతికకాయానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాళులర్పించారు. తారకరత్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. తారకరత్నను బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చేర్పినప్పటి నుంచి తారకరత్న వెంటే ఉంటూ బాలయ్య అన్నీ తానై చూసుకున్నారు. తారకరత్నకు మెరుగైన వైద్యం అందించేందుకు చాలా తాపత్రయపడ్డారు. అటు డాక్టర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకుంటూ.. ఇటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వచ్చారు బాలయ్య, ప్రతి వారం బాలకృష్ణ ఆసుపత్రి వస్తూ మెడికల్ బిల్లులు చెల్లిస్తూ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసేవారు.

# తమిళ హాస్యనటుడు మయిల్‌స్వామి మృతి



**చెన్నై, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** చిత్ర పరిశ్రమను వరుస విషాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. 2020 నుంచి ఇప్పటివరకూ చాలామంది ప్రముఖులు, దిగ్గజనటులు, నిర్మాతలు, దర్శకులు ఇలా చాలామంది మరణించారు. కరోనా మహమ్మారి కారణంగా కొంతమంది మరణిస్తే, మరికొంతమంది వ్యక్తిగత కారణాల వల్ల మరణించారు. ఇక తాజాగా తమిళ చిత్రపరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. తాజాగా కోలీవుడ్ సీనియర్ కమెడియన్ మయిల్‌స్వామి మృతి చెందారు. 1984 నుండి సినిమా కెరీర్ ప్రారంభించిన ఆయన ఇప్పటికి కూడా నటన కొనసాగిస్తున్నారు. అయితే శనివారంరాత్రి ఆయన ఆకస్మికంగా అస్వస్థకులోనై ఆస్పత్రి పాల య్యారు. చెన్నైలోని పోరూర్ రామచంద్ర ఆస్పత్రికి ఆయన కుటుంబసభ్యులు తరలించారు. కానీ ఆయన ఆలోపే తుదిశ్వాస విడిచారు.

# మహిళ కిడ్నాప్, అత్యాచారం

## కేసును వేగంగా ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** హైదరాబాద్ శివార్లలో మరో దారుణం వెలుగుచూసింది. శివార్లలోని నార్సింగి పరిధిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వివాహితను కొందరు దుండగులు కిడ్నాప్ చేసి కారులోనే సామూహిక అత్యాచారానికి పాల్పడి, అమె ఒంటిపై నగలను దోచుకున్నారు. అయితే ఈ ఘటనపై బాధితురాలి నుండి ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసు నిందితులను పట్టుకుంటున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన 29.సంవత్సరాల వయసున్న ఓ మహిళ తన భర్త, బిడ్డలతో కలిసి గండిపేట్ మండలం పీరంచెరువు ప్రాంతంలో నివసిస్తుంది. ఈమె ఇళ్లల్లో పనులు చేస్తుండగా, భర్త లేబర్ పని చేస్తుంటాడు. ఎప్పటిలాగే ఈనెల 18.వ,తేదీ సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఇళ్లల్లో పని ముగించుకొని తనుంటున్న ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా రెడ్‌కలర్ కారు అటుగా వచ్చింది. ఆమెతో పని గురించి మాట్లాడినట్లు నటించి బలవంతంగా కారులో ఎక్కించుకొని, ఆమె మొబైల్ లాక్కొని స్విచ్ఛాఫ్ చేశారు.

అరిస్తే చంపేస్తామంటూ కిస్మత్‌పూర్ నిర్మానుష్య ప్రాంతాలలో తిప్పుతూ కారులోనే ఇద్దరు వ్యక్తులు ఆమెపై అత్యాచారం చేశారు. అనంతరం చీకట్లో కారు నుంచి దింపి పారి పోయారు. స్పృహలోకి వచ్చిన తరువాత ఆమె తన భర్తకు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చింది. వెంటనే భర్త వెళ్లి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నార్సింగి ఏసీపీ రమణాగౌడ్ ఆదేశాల మేరకు పోలీసులు స్పెషల్ టీంలుగా ఏర్పడి గాలించారు. సీసీ కెమెరాలలో లభించిన పుటేజి ఆధారంగా సదరు నిందితులు మేడ్చల్ జిల్లా బాచుపల్లి ప్రాంతానికి చెందిన ఓంప్రకాశ్ కుమారులైన శుభం శర్మ అలియాస్ ధను, సుమిత్ కుమార్ అలియాస్ వికాస్ వర్మలుగా గుర్తించారు. హెడ్ కానిస్టేబుల్ బద్రినాథ్, పిసిలు అంజిలప్ప, శ్రీశైలంలు చురుగ్గా పని చేసి కేసు త్వరగా ఛేదించేలా చేశారని, వీరికి పోలీసు ఉన్నతాధికారుల చేతుల మీదుగా త్వరలోనే రివార్డులు ఇప్పిస్తామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# 25న ముంబయికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 19:** ఈనెల 25న మహారాష్ట్రలోని ముంబయిలో బిఆర్ఎస్ నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 'ఐడియాస్ ఆఫ్ ఇండియా సమ్మిట్-2023' పేరుతో ఓ ప్రముఖ టీవీ చానెల్ ఆధ్వర్యంలో '2024 ఎన్నికలు-విపక్షాల వ్యూహం' అనే అంశంపై చర్చ జరుగనున్నది. ఈ చర్చా వేదికలో కవిత పాల్గొని, అభిప్రాయం వ్యక్తం చేయనున్నారు. చర్చా వేదికలో కవితతో పాటు శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సుస్మితా దేవ్ పాల్గొననున్నారు. బిఆర్ఎస్ జాతీయ అజెండా, దేశాభివృద్ధిపై సిఎం కెసిఆర్ ఆలోచనలను ఈ వేదిక ద్వారా కవిత వివరించనున్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన రైతుబంధు, దళితబంధు, రైతు బీమా వంటి పథకాల ప్రాముఖ్యతను తెలియజేయనున్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను సైతం కవిత ఎండగట్టనున్నారు.

# గురుకుల నోటిఫికేషన్ కోసం నిరుద్యోగుల ఎదురుచూపు!

- 11,012 పోస్టుల భర్తీకి అనుమతించిన ఆర్థిక శాఖ
- మరో 2వేల పోస్టులకు ప్రభుత్వ అనుమతి కోరిన ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీలు
- అన్నింటికీ ఒకేసారి నోటిఫికేషన్ ఇచ్చే యోచనలో రిక్రూట్‌మెంట్ బోర్డు?

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని అధ్యాపక పోస్టుల నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల సొసైటీల్లోని 11,012 పోస్టుల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం ఆమోదం తెలపడంతోపాటు.. ఆర్థిక శాఖ కూడా ఆయా పోస్టుల భర్తీకి గురుకులాలకు అనుమతి ఇచ్చింది. ఆర్థిక శాఖ అనుమతి లభించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆయా పోస్టుల భర్తీ కోసం గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి నోటిఫికేషన్‌ను జారీ కాలేదు. ఇప్పటికే రాష్ట్రంలో గ్రూప్-1, 2, 3, 4 నోటిఫికేషన్లను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన నేపథ్యంలో ఆయా ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. గ్రూప్స్ ద్వారా భర్తీ చేసే పోస్టులు కాకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి.. అలాగే వివిధ గురుకులాల్లోని అధ్యాపక పోస్టుల భర్తీ కోసం టెట్ పరీక్ష క్వాలిఫై అయి ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న వారు లక్షలాది మంది ఉన్నారు. ప్రస్తుతం వీరు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు రాకపోవడంతో ఇతర ఉద్యోగాల కోసం పోటీ పడటానికి ప్రయత్నిస్తున్నారు. కానీ తమకు ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగాల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో.. గురుకులాల్లో నియామకాల నోటిఫికేషన్‌ను జారీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, స్థానిక పాఠశాలల్లో సుమారు 15వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.. వాటితోపాటు గురుకులాల్లో ఇప్పటికే 11,012 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి ఇప్పటికే అనుమతి లభించిన 11,012 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేస్తే నిరుద్యోగులు ఆయా పోస్టుల భర్తీ కోసం ప్రయత్నాలు చేసుకుంటారని చెబుతున్నారు. అదనంగా వచ్చే పోస్టులను నోటిఫికేషన్‌లో అదనంగా చేర్చడానికి అవకాశం కూడా ఉంటుందని.. కాబట్టి త్వరగా గురుకులాల్లోని అధ్యాపకుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

**అన్నింటికి ఒకేసారి ఇవ్వాలనే ..**

గురుకులాల్లోని 11,012 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఇప్పటికే అనుమతించగ.. మరో 2వేల పోస్టులకు కూడా అనుమతించాలని ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాయి. వాటికి కూడా ప్రభుత్వం అనుమతి ఇస్తే.. ఆ తరువాత అన్నింటికీ కలిపి నోటిఫికేషన్‌ను జారీ చేయాలనే ఆలోచనను రిక్రూట్‌మెంట్‌బోర్డు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతించిన పోస్టులకు రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను సిద్ధం చేసినప్పటికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం లేకుండా పోయిందని రిక్రూట్‌మెంట్ బోర్డు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మార్చి 16తో ఎన్నికల కోడ్ ముగియడంతోపాటు.. ఆలోపుగా ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీలు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై కూడా నిర్ణయం వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు ఆశాభావం ఉన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 16 తరువాత ఏప్రిల్, మే నెలలో మొత్తంగా సుమారు 13వేలకుపైగా పోస్టులకు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# పోలీసు శాఖలో ఆగని పోస్టింగుల వివాదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో పోస్టింగుల వివాదం మరింత ముదిరింది. ఐపిఎస్‌లు మొదలుకొని నాన్ ఐపిఎస్ అధికారుల వరకు అనేక మంది ఏళ్ల తరబడి లూప్‌లైన్ విభాగాల్లో కొనసాగుతున్నా వారికి శాంతి భద్రతల విభాగంలో పోస్టింగులు లభించక పోవడంపై విమర్శలు రాసాగాయి. తాజాగా జరిగిన బదిలీలలో మంత్రులు, ఎంఎల్‌ఎల సిఫార్సులు వున్న వారికే కీలక పదవులు దక్కాయని వార్తలు రావడం ఈ వివాదానికి మరింత ఊతం ఇచ్చింది. ఏళ్ల తర బడి లూప్‌లైన్ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ ఐపిఎస్ అధికారులు ఈ విషయంలో సర్కారు తీరుపై గుర్రుగా వున్నారని తెలిసింది. మరోవైపు పోలీసు శాఖలో పోస్టిం గుల వివాదానికి తెరదించేందుకు ఒక పోస్టింగ్ లా అండ్ ఆర్డర్...మరో పోస్టింగ్ లూప్ లైన్ విభాగంపై రెండు దశాబ్దాల క్రితం ఉన్నతాధికారులు రూపొందించిన కా ర్యాచరణ ప్రణాళిక నేటికీ కార్యరూపం దాల్చక పోవడం చెప్పుకోదగ్గ అంశం.

పోలీసు విభాగంలో పోస్టింగుల రగడ మళ్లీ రాజుకుంది. ఇతర విభాగాల్లో బదిలీల మాట ఎలావున్నా పోలీసు శాఖలో బదిలీలు అంటేనే అయిన వారికి ఆకుల్లో కా ని వారికి కాగితం ప్లేట్లో అన్న నానుడి చాలా కాలం నుంచి వుంది. ఇందులో ఐపిఎస్ అధికారులకు కూడా మినహాయింపు ఏమీ లేదని చెప్పాలి. ఇప్పటికీ పలువురు ఐపిఎస్ అధికారులు సరైన పోస్టింగులు లేక ఏళ్ల తరబడి లూప్‌లైన్ విభాగాల్లో ఏదో డ్యూటీ చేశామా...అంటే చేశాము...అన్నట్లుగా పనిచేస్తున్నారని వాదనలు వున్నా యి. ఇక నాన్ ఐపిఎస్ అధికారులు అంటే డిఎస్‌పిలు, అదనపు ఎస్‌పిలు, నాన్ కేడర్ ఎస్‌పిల వరకు వస్తే ఈ సమస్య మరింత తీవ్రంగా వుందని చెప్పాలి. ఈ కేడర్ అధికారుల బదిలీలకు ఒక పద్ధతి అంటూ ఏదీ లేదని బలమైన విమర్శలు వున్నాయి. సర్కారు వద్ద మంచి పలుకుబడి కలిగిన మంత్రుల సిఫార్సు లేనిదే ఈ తరహా కేడర్ అధికారులకు ఎక్కడా పోస్టింగులు దక్కడం లేదని పోలీసు శాఖలో బహిరంగంగానే వ్యాఖ్యలు వస్తున్నాయి. ఈ స్థాయి కేడర్‌కు వచ్చిన అధికారులు గతంలో ఇన్ స్పెక్టర్లుగా వున్న సమయంలో అప్పట్లో చోటా నాయకులుగా వున్న నేటి మంత్రులను విధి నిర్వహణలో భాగంగా అరెస్టు చేయడం, ఇబ్బందులకు గురిచేయడం వంటి పనులు చేసి వుండడంతో వారికి సిఫార్సులు అందడం గగనంగా మారింది. ఇంకొందరు నేతలు గతంలో పలు అక్రమాలకు పాల్పడిన దాఖలాలు వుండగా వీరిపై గతం లో ఆయా ప్రాంతాలలో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసిన ప్రస్తుత డిఎస్‌పిలు, అదనపు ఎస్‌పిలు కఠినంగా

> **మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులున్న వారికే అందలం**
>
> **లూప్‌లైన్‌లో ఉన్న అధికారులకు అందని ద్రాక్షలా శాంతిభద్రతల పోస్టింగులు**

వ్యవహరించడం కూడా సిఫార్సులు దక్కకుండా పోయేందుకు మరో కారణంగా మారింది. ఉదాహరణకు నగర పోలీసు విభాగంలో సిసిఎస్‌లో ఎసిపిగా ఐదేళ్ల పాటు పనిచేసిన ఓ అధికారి గతంలో రాచకొండ పరిధిలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఓ రౌడీషీటర్‌ను జనం చూస్తుండగా జీపులో పడవేసి లాకప్‌లో వేశారు. అయితే తొండముదిరి ఊసరవెల్లి అ యినట్లు సదరు రౌడీషీటర్ నేడు బడా నేతలకు అన్నీతానై వ్యవహరిస్తుండడంతో సదరు అధికారికి శాంతి భద్రతల విభాగంలో పోస్టింగ్ గగనంగా మారింది. ఇటువంటి ఉదంతాలు అనేకం వున్నాయి. ఇన్‌స్పెక్టర్ల నుంచి డిఎస్‌పిలుగా పదోన్నతులు పొందిన వారు అనేక మంది ఒక్కచోట కూడా శాంతి భద్రతల విభాగంలో పోస్టింగ్ లభించకుండానే అదనపు ఎస్‌పి పదోన్నతులు అందుకున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇక అదనపు ఎస్‌పి వరకు ఎదిగిన అనేక మంది అధికారులు ఆరేళ్ల అంతకు ఎక్కువకాలం లూప్‌లైన్ విభాగాల్లోనే కొ నసాగుతుండగా మంత్రులు, బడా నేతల సిఫార్సులు వున్న వీరికన్నా జూనియర్లు పలువురు వరుసగా శాంతి భద్రతలతో పాటు ఇతర కీలక విభాగాల్లో పోస్టింగులు పొందుతూ పోతుండడం మరో విశేషం. నిబంధనల ప్రకారం రెండు నుంచి మూడేళ్లకు పైగా ఎవరైనా అధికారులు లూప్‌లైన్ వి భాగాల్లో పనిచేస్తే వారి రికార్డు సవ్యంగా వుంటే కచ్చితంగా శాంతి భద్రతల విభాగం లేదా ఇతర కీలక విభాగంలో పోస్టింగ్ ఇవ్వాల్సి వున్నా రాజకీయ కారణాలతో పాటు ఇతర అనేకానేక కారణాల వల్ల అది జరగడం లేదనే విమర్శలు వున్నాయి. ఉమ్మడి ఎపి హయాంలో ఇలాంటి వ్యవహారాలు అనేకం జరిగినా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతైన ఈ పరిస్థితుల్లో మార్పు వస్తుందని అధికారులు ఆశించినా వారికి నిరాశ తప్పడం లేదు. ఈ సమస్య ఐపిఎస్ అధికారుల విషయంలోనూ కొన సాగుతోంది. నిక్కచ్చిగా పనిచేసే యువ ఐపిఎస్‌లు పలువురు ఇటీవల కాలంలో తక్కువ వ్యవధిలోనే బదిలీ అయ్యారు. ఇదే సమయంలో ఇంకొందరు నాన్ కేడర్ ఎ స్‌పిలు నిత్యం వివాదాల్లో వుంటూ్నా వారి కి నేతల అండదండలు వుండడంతో ఉన్నతాధికారులు వారిజోలికి వెళ్లడం లేదనే విమర్శ వుంది.

**తాజా పోస్టింగుల్లోనూ అయినవారికే అందలం**

ఇదిలావుండగా ఇటీవల జరిగిన ఐపిఎస్ అధికారులు డిఎస్ పిలు, అదనపు ఎస్‌పిలు, నాన్ కేడర్ ఎస్పీల బదిలీలలో అయిన వారికే అందలం దక్కిందని విమర్శలు గుప్పుమంటు న్నాయి. ఇప్పటికే రెండు నుంచి మూడేళ్లకు పైగా శాంతి భద్రతల విభాగంలో పనిచేసిన ఐపిఎస్‌లకు మళ్లీ మరోచోట ఇదే విభాగంలో పోస్టింగ్ లభించడం పై పలువురు మండిపడుతున్నారు. ఓ వైపు చాలా మంది యువ ఐపిఎస్‌లు ఏళ్ల తరబడి లూప్‌లైన్ విభాగంలో వుండగా మరోవైపు ఇంకొందరు వరుసగా శాంతి భ ద్రతల విభాగంలో పోస్టింగులు పొందుతుండడం విశేషం. ఈ విషయంలో సామాజిక వర్గాల సమీకరణతో పాటు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా వున్న ట్లు ప్రచారం జరుగుతోంది.

**ఒక పోస్టింగ్ లా అండ్ ఆర్డర్..**

**మరో పోస్టింగ్ లూప్‌లైన్**

ఇక నిర్లక్ష్యానికి గురై బక్కచిక్కిన లూప్‌లైన్ విభాగాలను బలోపేతం చేసేందుకు గతంలో ఉన్నతాధికారులు ఉమ్మడి ఎపి హయాంలో పదేళ్ల క్రితమే ఓ కార్యచరణ ప థకం తయారుచేసి కొన్ని ప్రతిపాదనలు ఖరారు చేశారు. ఇందులో మొదటిది ఒకసారి శాంతి భద్రతల విభాగంలో పనిచేసిన అధికారులకు మరో దఫా లూప్‌లైన్ విభా గంలో కచ్చితంగా పనిచేసేలా చూడాలి. ఇదే సమయంలో సుదీర్ఘ కాలంగా లూప్‌లైన్ విభాగంలో పనిచేస్తున్న వారికి కచ్చితంగా ఒకసారైనా శాంతి భద్రతల విభాగంలో పోస్టింగ్ ఇవ్వాలి. అయితే రాజకీయ కారణాల వల్ల చాలా కాలంగా ఇది ఆచరణలో అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే చాలా మంది సమర్థులైన అధికారులు రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్ల సిఫార్సులు తెచ్చుకోలేక తమ సర్వీసు అంతా లూప్‌లైన్ విభాగాల్లోనే పనిచేస్తున్నారు. కొందరైతే ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్ నుంచి డిఎస్‌పి వరకు ఒక్కసారి కూడా శాంతి భద్రతల విభాగంలో పనిచేయలేక పోవడం గమనార్హం. ఇక ఇదే విభాగాల్లో పనిచేస్తూ పదవి విరమణ చేసిన వారు కూడా వున్నారు. ఇదే సమయంలో చాలా మంది అధికారులు తమకున్న పలుకుబడితో సర్వీసు అంతా శాంతి భద్రతల విభాగంలోనే పనిచేస్తూ పోతున్నారు.



## లడక్ కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా బిడి మిశ్రా బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** రిటైర్డ్‌బ్రిగేడియర్ బిడిమిశ్రా కేంద్ర పాలితప్రాంతం లడక్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. లడక్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌తో ప్రస్తుతం అనిశ్చిత వాతావరణం ఉన్న సమయంలో మిశ్రా లెఫ్టినెంట్‌గవర్నర్‌గా వచ్చారు. జమ్ముకాశ్మీర్ చీఫ్‌జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్ మిశ్రాచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అందరు కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు లడక్‌లోని రాజ్ నివాస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని, రాష్ట్రహోదా ఇవ్వడంతోపాటు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించాలని లడక్ ప్రాంత నాయ కులు కోరుతున్న సంగతి తెలిసిందే. అలాగే గిరిజన జనాభాకు స్వయంప్రతిపత్తినివ్వాలని డిమాండ్‌చేస్తున్నారు. సైన్యంలోపనిచేసి రిటైర్ అయిన మిశ్రా అంతకుముందు అరుణాచల్‌ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గాపనిచేసారు. ఆర్‌కె మాతుర్ నుంచి లడక్ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టారు. లడక్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, లేహ్ అండ్ కార్గిల్ డివిజన్లు కూడా కొత్త లెఫ్టినెంట్ గవర్నర్ నియామకాన్ని స్వాగతించాయి.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కోసం

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెల 26, 27 తేదీల్లో జరగనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ వేడుకలను పురస్కరించుకుని రైల్వే శాఖ, తెలుగురాష్ట్రాల మీదుగా హుబ్లీ-హాజరత్ నిజాముద్దీన్-హుబ్లీల మధ్యప్రత్యేక రైలు సౌకరార్యన్ని కల్పించింది.

**హుబ్లీ-హాజరత్ నిజాముద్దీన్ ప్రత్యేకరైలు**

హుబ్లీ నుంచి హాజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 07301 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23న గురువారం మధ్యాహ్నం 02:30 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి, గదగ్ 03:30/32, కొప్పళ్ల సాయంత్రం 4:18/20, హాస్పేట 5:00/05, బళ్లారి 7:10/15, గుంతకల్లు రాత్రి 07:55/09:00, డోన్ 11:30/40, కర్నూలు అర్ధరాత్రి 12:40/42, గద్వాల 01:50/51, మహబూబ్‌నగర్ తెల్లవారుజామున 3:15/17, షాద్‌నగర్ 4:04/05, కాచిగూడ 05:10/15, సికింద్రాబాద్ 05:35/45, లింగంపల్లి 06:30/32, వికారాబాద్ ఉదయం 07:20/22, తాండూరు 07:55/08:00, సేరం 07:13/14, వాడి 10:20/25, గుల్బర్గా 11:08/10, షోలాపూర్ మధ్యాహ్నం 12:40/45, మన్మాడ్ రోడ్ రాత్రి 9:15/20, భుసావల్‌అర్ధరాత్రి 12:05/10, ఖండ్వా తెల్లవారుజామున 03:00/05, ఇటార్సి ఉదయం 06:30/35, హబీబ్ ఘంజ్ 08:15/29, బినా 11:40/45, ఝాన్సీ మధ్యాహ్నం 21:45/50, ఆగ్రా కంటోన్‌మెంట్ సాయంత్రం 05:00/05, హాజరత్ నిజాముద్దీన్‌కు ఈ నెల 25న శనివారం రాత్రి 8:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హాజరత్ నిజాముద్దీన్ నుంచి హుబ్లీకు బయల్దేరే నెంబర్ 07302 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న మంగళవారం మధ్యాహ్నం 03:45 గంటలకు హాజరత్ నిజాముద్దీన్ నుంచి బయల్దేరి, ఆగ్రా కంటోన్‌మెంట్ 6:25/30, ఝాన్సీ రాత్రి 11:50/55, బినా 02:35/40, హబీబ్ ఘంజ్ తెల్లవారుజామున 05:55/6:00, ఇటార్సి ఉదయం 08:10/15, ఖండ్వా 11:40/45, భుసావల్ మధ్యాహ్నం 01:39/44, మన్మాడ్ రోడ్ సాయంత్రం 4:44/49, షోలాపూర్ తెల్లవారుజామున 3:20/25, గుల్బర్గా 05:08/10, వాడి 06:15/20, సేరం ఉదయం 07:00/01, తాండూరు 07:35/40, వికారాబాద్ 08:10/12, లింగంపల్లి 08:10/12, సికింద్రాబాద్ 09:45/55, కాచిగూడ 10:10/12, షాద్‌నగర్ 11:10/11, మహబూబ్‌నగర్ మధ్యాహ్నం 12:10/12, గద్వాల 01:09/10, కర్నూలు 02:30/32, డోన్ 03:20/22, గుంతకల్లు సాయంత్రం 4:45/50, బళ్లారి 06:00/05, కొప్పళ్ల 07:50/52, గదగ్ 08:50/52, హుబ్లీకు మార్చి 02న, గురువారం రాత్రి 10:45 గంటలకు చేరుకుంటుంది.

# టర్కీ భూకంపంలో రెండుగా చీలిన ఓ గ్రామం

## పగుళ్లలోకి కూరుకుపోయిన ఇళ్లు

**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 19:** టర్కీలో ఈ నెల 6న సంభవించిన భూకంపం ఆ దేశంలోని 11 రాష్ట్రాలను వణికించింది. భారీ భూకంపం, వరుస ప్రకంపనలతో వేల ఇళ్లు నేలమట్టమయ్యాయి. భారీ భవంతులు పేకమేడల్లా కూలిపోయాయి. శిథిలాల నుంచి ఇప్పటివరకు దాదాపు 46 వేల మృతదేహాలను బయటకు తీశారు. అయితే, ఈ భూకంపంలో హతాయ్ రాష్ట్రంలోని డెమిర్‌కొప్రు అనే గ్రామం రెండుగా చీలిపోయింది. భూకంపం వల్ల ఏర్పడ్డ పగుళ్లు 13 అడుగులమేర కుంగిపోయాయి. దాంతో, భూకంపానికి ముందు రోడ్డు పక్కన కనిపించిన ఇళ్లు ఇప్పుడు కనిపించకుండాపోయాయి. లోతైన పగుళ్లలోకి కూరుకు పోయాయి. ఆ దృశ్యాలిపుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇంత జరిగినా ఆ గ్రామంలో ఎవరూ మరణించకపోవడం గమనార్హం. కొద్దిమంది మాత్రం గాయాలతో బయటపడ్డారు.



డెమిర్‌కొప్రు గ్రామంలో దాదాపు 1000మంది నివాసముంటున్నారు. ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం, ఆ తర్వాత వచ్చిన వరుస ప్రకంపనలతో ఆ గ్రామస్తులు వణికిపోయారు. భూప్రకంపనలు ప్రారంభం కాగానే ఇళ్లల్లోంచి అంతా బయటకు పరుగుపెట్టారు. తిరిగి ఇళ్లకు వెళ్లేందుకు భయపడ్డారు. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. వరుస ప్రకంపనల వల్ల ఇళ్ల మధ్య భారీ చీలికలేర్పడ్డాయి. రహదారులు కొన్ని మీటర్ల లోతుకు కూరుకుపోయాయి. భూమిలో ఏర్పడ్డ చీలికల్లోకి ఇళ్లు కూరుకుపోయాయి. దాంతో, ఆ గ్రామంలో ఎటు చూసినా శిథిలాలు, నేలకూలిన చెట్లు, మురికినీరు కనిపిస్తు న్నాయి. ఓ చోట పశువుల కొట్టం కుంగిపోవడంతో అందులో ఓ ఆవు కూరుకుపోయిన దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయింది. భారీ ఆస్తి నష్టం జరిగింది. అయితే, ఎవరూ ప్రాణాలు కోల్పోలేదు. డెమిర్ కొప్రుకు 20 కిలోమీటర్ల దూరంలోని అటంక్యా గ్రామం లోనూ భూకంపం ప్రభావం తీవ్రంగా ఉంది. ప్రకంపనల ధాటికి ఇళ్లు, రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భూకంపం తర్వాత భూమిలోంచి నీరు పొంగుకు వచ్చిందని స్థానికులు తెలిపారు. అందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి.




## శివాజీ థీమ్‌పార్క్ మొదటి దశను ప్రారంభించిన అమిత్‌షా

**పుణె, ఫిబ్రవరి 19:** పూణెలోని అంబేగాంలో శివసృష్టి థీమ్‌పార్క్ మొదటిదశ నిర్మాణాలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించారు. మరాఠా యోధుడు ఛత్రపతి జీవితం ఆధారంగా ఈ థీమ్‌పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు. థీమ్‌పార్క్ నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే ఇది అత్యంత పెద్దది అవుతుందని అమిత్‌షా తెలిపారు. శివాజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని ఆయన అన్నారు. శివాజీ అధికారం కోసం పాకులాడలేదని, దౌర్జన్యాలపై పోరాడారని, ఉత్తమ పాలన అందించారని అమిత్‌షా గుర్తు చేశారు. భారత్‌పై ఎవరూ దాడి చేయకుండా శివాజీ గొప్ప సందేశమిచ్చారని ఆయన అన్నారు. దేశంలో ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకుపోవాలని అమిత్‌షా అన్నారు. ఎన్నో ఆలయాలను శివాజీ పునరుద్ధరించారని అమిత్‌షా తెలిపారు. తన పాలనలో ఓ మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేశారని అమిత్‌షా తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అయోధ్యలో రామ మందిరంతోపాటు పలు ఆలయాలను నిర్మిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు.

## యుపిలో కూలిన భవనం

### ఇద్దరు మృతి, 8 మందికి గాయాలు



**ఘజియాబాద్, ఫిబ్రవరి 19:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం కూలిన ఘటనలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 8మంది గాయపడ్డారు. లోనీలోని రూప్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. ఢిల్లీకి పొరుగున ఈ ప్రాంతమున్నది. శిథిలాల నుంచి 10మందిని బయటకు తీయగా, ఇద్దరు మృతి చెందారని పోలీస్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. గాయపడిన 8మందిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. ఘటన జరిగిన సమయంలో భవనంలో 16మంది వరకూ కార్మికులు అక్కడ పని చేస్తున్నట్లు భావిస్తున్నారు. శిథిలాల తొలగింపు పూర్తయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నదని అనుమానిస్తున్నారు.

# భక్తి శ్రద్ధలతో జన జాగరణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన శివయ్య సన్నిధిలో నిద్ర చేస్తే మంచిదనే నమ్మకం నేటికి ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వి కె సాగర్‌బాబులు వారి సిబ్బంది కలసి ఎలాగైనా భక్తులకు సదుపాయాలు కల్పించుటకు వారి మనోభిష్టానికి అనుకూలంగా డార్మెంటరీలను ఏర్పాటు చేశారు.

స్థపద మండపం సమీపం లోనూ, అలాగే సన్నిధివీధి, శివయ్య గోపురంపక్కన కొత్తగా షెడ్లులను నిర్మించి నిద్రించుటకు అవకాశం కల్పించారు. కాలకృత్యాలు తీర్చుకోవటానికి మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాక ఈ ఏడాది మాస్టర్‌ప్లాన్‌లో ఖాళీ చేయించిన స్థలాల్లో చక్కగా పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు.దాంతో భక్తులు రాత్రి జాగరణకు నిద్రించటానికి ఎంతో అనుకూలంగా మారింది.

**ఇదేక్కడి భక్త జనం స్వామి:**

దక్షిణ కైలాసానికి భక్తజనులు కడలి తరంగాల్లా కదలివచ్చారు.శనివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భక్తుల సందడి అంతంత మాత్రంగా ఉండగా మధ్యాహ్నం నుంచి పల్లె జనం తరలి వచ్చారు.దాంతో ఆలయంలో దర్శనానికి నిరీక్షించాల్సి వచ్చింది. రాత్రి పదకొండు గంటల వరకు కూడా భక్తులు దర్శనా నికి నిరీక్షిస్తూ కనబడ్డారు. అయితే నూతనంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లతో ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం చేసుకున్నారు.

**జాగరణకు అవకాశం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూర్వం రద్దీ లేని రోజుల్లో శివరాత్రి పర్వదినాన బాలజ్ఞానాంబిక ఆలయం నుంచి దక్షిణ గోపురం వరకు నిద్రించే వారు. శివరాత్రి వేళ శివుని సన్నిధిలో జాగరణ చేసినా, అక్కడ నిద్రించినా మంచి జరుగుతుం దనే నమ్మకం ఉంది. అయితే మారుతున్న కాలానుగుణంగా నేడు భక్తుల సంఖ్య పెరిగింది. ఉత్సవాల్లో కొత్తదనం ఆపాదించుకుంది. దాంతో భక్తుల జాగరణకు కొంత ఇబ్బందికరంగామారింది.అయితే కొత్తగా బాధ్యతలు తీసుకొని శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని శహభాష్ అంటూ నిర్వహిస్తున్న శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఒ వికె సాగర్‌బాబు, వారిసిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు భక్తుల మనోభావాల్నిగుర్తించి వారిని 'స్థపదమండపంతో పాటు నూతనంగా నిర్మించిన త్రినేత్ర డార్మెంటరీలో నిద్రించుటకు అవకాశం కల్పించారు. దాంతో భక్తుల మనోరథం తీరిందని పలువురు వ్యాఖ్యానించారు.

ఉచిత దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తాము గతంలో ఎన్నడూ ఇంత ప్రశాంతంగా దర్శనం చేసుకోలేదంటూ పలు వురు భక్తులు తమ సంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే రాత్రంతా శివనామ స్మరణతో జాగరణ చేసిన భక్తులు ఆలయంలో నిద్రించిన వారు వేకువ జామున లేచి లింగోద్భవ అభిషేక దర్శనం కూడా చేసుకున్నారు. ఇలాంటి వాతావరణానే తాము కోరుకున్నదని పలువురుసంతృప్తి వ్యక్తంచేశారు.

## ఆదానీ స్కాంపై మాట్లాడే దమ్ము బిజెపికి లేదు

≫ సోరోస్ కామెంట్స్ చేయగానే వారి గురువును కాపాడుకునేందుకు చాలా ఆతృత కనబరుస్తున్నారు. వాళ్లది ఎంత దౌర్భాగ్యం, వాళ్ల ఎంత బుద్ది తక్కువ మనుషులు అంటే మంత్రి ట్విట్టర్ ఆశ్చర్యం వ్యక్తపరిచారు. అదేవిధంగా ఈ వ్యాఖ్యలు ఎవరి గురించో చెప్పుకోండి అంటూ తన ట్విట్టర్ ఫాలోవర్‌కు ప్రశ్నించారు. దానికి ఫ్యాట్రియాటిజన్ ఈజ్ ద లాస్ట రెపుగీ ఆఫ్‌ది స్కాండ్రల్ అన్న సామ్యేల్ జాన్సన్ సూక్తిని జతచేశారు.

## కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా లింగోద్భవ అభిషేకం

**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వేకువజామున మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం నిర్వహించి భక్తులకుసర్వదర్శనం కల్పించారు. ఇక రోజువారీ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం కపిలేశ్వరస్వామి ఉత్సవమూర్తి కామాక్షిమేత సోమస్కంధమూర్తి పురుషామృగ వాహనంపై భక్తులను అనుగ్రహించారు.

# ఇక సీట్ల సర్దు'పాట్లు'

≫ లేకుండా చేయవచ్చునని బిఆర్‌ఎస్ భావిస్తోంది. ప్రధానంగా ఖమ్మం లాంటి జిల్లాలోనూ సత్తా చాటొచ్చని బిఆర్‌ఎస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ మూడు పార్టీల పొత్తుకు ముందస్తుగానే కసరత్తు చేయవచ్చునని తెలుస్తోంది. అయితే తమతో కలిసి రావాలని కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలు ఢిల్లీలో కమ్యూనిస్టు జాతీయ స్థాయి నాయకత్వంతో మంతనాలు జరిపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ పాదయాత్ర తర్వాత కాంగ్రెస్ కొంత వరకు పుంజుకుందని, కాగా, బిజెపితో పాటు ఆర్‌ఎస్‌ఎస్ తీరును కూడా కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నందున జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు పెద్దలు కాంగ్రెస్‌తో దూరంగా ఉండకపోవచ్చునని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కమ్యూనిస్టులు కూడా బిఆర్‌ఎస్‌తో పొత్తు విషయంపై తర్జనభర్జనలో పడ్డారని సమాచారం. ఎన్నికలు సమీపించాకే జాతీయ స్థాయి నాయకత్వాల విధాన నిర్ణయం మేరకు టిఆర్‌ఎస్‌తో లేదా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునేందుకు సన్నద్ధం కావాల్సి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీల నేతలు భావిస్తున్నారని సమాచారం. అందుకనే బిఆర్‌ఎస్‌తో పొత్తుల విషయంపై కొంత స్వరాన్ని తగ్గించారు. అయితే 2018 తర్వాత పూర్తిగా దెబ్బతిన్న కమ్యూనిస్టు పార్టీలు వచ్చే ఎన్నికల్లో కొన్ని స్థానాలు గెలిచి మళ్లీ లైన్‌లోకి రావాలని భావిస్తున్నాయి.

స్థానిక కమ్యూనిస్టు నాయకత్వం మాత్రం కాంగ్రెస్‌తో కన్నా బిఆర్‌ఎస్‌తోనే పొత్తును ఇష్టపడుతున్నారని సమాచారం. అయినప్పటికీ పొత్తులపై జాతీయ నాయకత్వం నుంచి స్పష్టతను తెలిసాకే పొత్తులపై క్లారిటీ ఇస్తామని స్థానిక నాయకత్వం చెబుతోంది. బిఆర్‌ఎస్‌తో పొత్తుపై ఉండాలనే నిర్ణయానికి వస్తే త్వరలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకటి,రెండు ఎమ్మెల్సీ స్థానాలను తీసుకోవాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంట్‌లో ఎన్నికలోన్ల రెండేసి చొప్పున ఎంపీ స్థానాల్లో సర్దుబాటు చేసుకోవాలని భావిస్తోంది.

ఒకవేళ బిఆర్‌ఎస్‌తో కమ్యూనిస్టుల పొత్తు కుదిరితే ఖమ్మం జిల్లాలో అత్యధిక సీట్లు కమ్యూనిస్టులకు టిఆర్‌ఎస్ పార్టీ కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిలాలో కేవలం 3 మాత్రమే జనరల్ సీట్లు ఉన్నాయి. అవి... ఖమ్మం,పాలేరు,కొత్తగూడెం, ఈ మూడు సీట్లను మూడు పార్టీలు ఒక్కొక్కటి చొప్పున తీసుకుంటాయన్న చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది.

పాలేరు సీటు సిపిఎంకు కేటాయించే అవకాశం ఉంటుందన్న ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇక్కడి నుంచి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోటీ చేసే అవకాశం ఉందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి, ఇంకా ఖమ్మం అసెంబ్లీ సీటు ఎలాగూ బిఆర్‌ఎస్ తీసుకోనుంది. ఇక్కడి నుంచి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బరిలోకి మరోసారి దిగనున్నారు. మరో జనరల్ సీటు కొత్తగూడెంను సిపిఐకి పొత్తుల్లో భాగంగా కేటాయించే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక్కడి నుంచి గతంలో ఆయన ఓసారి గెలుపొందారు.

ఇంకా భద్రాచలం సీటు సిపిఎంకు, వైరా సిపిఐకి కేటాయించే అవకాశ ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలో బిఆర్‌ఎస్‌కు బలం ఉన్నా... వర్గ విభేదాలు ఆ పార్టీకి తలనొప్పిగా మారాయి. కొత్తగూడెంలో వనమా వెంకటేశ్వర్‌రావు కాంగ్రెస్ నుంచి గెలిచి టిఆర్‌ఎస్‌లో చేరగా... మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు వర్గంతో ఆయనకు పడట్లేదు.

అదీగాక వనమా కుమారుడిపై నమోదైన కేసులు ఆయనకు ఇబ్బందిగా మారాయి. ఈ పరిస్థితుల్లో అధిష్ఠానం సైతం ఈసీట్లను కమ్యూనిస్టుకు కేటాయిస్తే తలనొప్పి ఉండదని నిర్ణయానికి వచ్చిందన్న చర్చ జిల్లాలో సాగుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ ఒకటి,రెండు సీట్లు కమ్యూనిస్టు పార్టీ అడిగే అవకాశం ఉంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ సీటును సిపిఐ ఆశించే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి గతంలో సిపిఐ నుంచి గెలుపొందిన చాడా వెంకట్‌రెడ్డి మరోసారి టిక్కెట్ కోసం ప్రయత్నించే అవకాశం ఉంది. ఇంకా బెల్లంపల్లి సీటను కూడా సిపిఐ ఆశించే అవకాశం ఉంది. నల్లగొండలో మిర్యాలగూడ సీటును, ఖమ్మంలో మధిర సీటును కూడా సిపిఎం కోరనుంది. మునుగోడు,దేవరకొండ సీట్లను సిపిఐ కోరే అవకాశం ఉందని తెలుసోతనంది.

నిజానికి 2004 నుంచి కమ్యూనిస్టు పార్టీలు పొత్తులు పెట్టుకుంటూ ఉన్నాయి. 2004లో కాంగ్రెస్‌తో దోస్తి ఉండగా, 2009లో మహాకూటమి పేరుతో బరిలోకి దిగారు. 2014,2018లోనూ పలు పార్టీలతో మద్దతు పెట్టుకున్నాయి. 2018లో సిపిఎం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పేరుతో పలు స్థానాల్లో పోటీ చేసింది. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేదు.

కమ్యూనిస్టుల తాజా ప్రతిపాదనల విషయంలో టిఆర్‌ఎస్ కూడా సీరియస్‌గానే చర్చిస్తుందని సమాచారం. ఆయా స్థానాల్లో బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పొత్తుల ఫార్ములా నిర్ణయమైతే స్థానిక ఎమ్మెల్యేలు కూడా తెగ టెన్షన పడుతున్నారు. పొత్తులో భాగంగా తమ సీటుకు ఎసరు వస్తుందేమోనన్న భయం వారిని వెంటాడుతుంది.

అయితే అలా సీట్లు కోల్పోయిన వారికి ఎమ్మెల్సీ సీట్లను సర్దుబాటు చేసేందుకు సిఎం కెసిఆర్ యోచన చేస్తున్నారని సమాచారం. కుదరని వారికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కట్టబెట్టే అవకాశం ఉందని సమాచారం.

